క్లుప్తంగా

గోదాంలో స్టాక్ పరిశీలన



బాన్సువాడ: బీర్కూర్ సహకార సంఘం పరిధిలోని గోదాంలో ఉన్న ఎరువుల స్టాక్‌ను సోమవారం బాన్సువాడ ఏడీఏ లక్ష్మీ ప్రసన్న పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నోటీసు బోర్డుపై ఎప్పటికప్పుడు ధరలు, స్టాక్ నమోదు చేయాలని సూచించారు. ఏవో కార్తీక్, సొసైటీ మానిటరింగ్ అధికారి నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

లింగంపేటలో..



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఆయా సొసైటీ గోదాంలలో ఉన్న యూరియా నిల్వలను సోమవారం మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ పరిశీలించారు. లింగంపేట గోదాంలో 680 బస్తాలు, నల్లమడుగులో 450 బస్తాలు, కోర్పోల్‌లో 375 బస్తాలు, భవాని పేటలో 540 బస్తాలు, మోతెలో 735 బస్తాల చొప్పున యూరియా నిల్వలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. యూరియా కొరత లేదన్నారు. యూరియా అవసరం ఉన్న రైతులు తీసుకెళ్లాలని సూచించారు. చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఈసీవో పెంటయ్య, సిబ్బంది ఉన్నారు.

వ్యవసాయ పరికరాలు..



బాన్సువాడ: గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో వ్యవసాయ పరికరాలను సోమవారం ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పరిశీలించారు. రాజ్‌కోట్‌లో తయారవుతున్న రొటవేటర్, కల్టివేటర్, సీడ్ గ్రైనేర్ ఫ్యాక్టరీని ఆయన పరిశీలించారు. యంత్రాల పనితీరు, రైతులకు ఉపయోగపడే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జనరల్ మేనేజర్ యూసుఫ్, మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి లయన్స్ క్లబ్ 54వ వ్యవస్థాపక దినోత్సవం ఆదివారం రాత్రి స్థానిక శుభం కన్వెన్షన్‌లో నిర్వహించారు. 2025–26 సంవత్సరానికి గానపు క్లబ్ నూతన అధ్యక్షుడిగా గుండెల్లి ప్రవీణ్ కుమార్ యాదవ్, కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, కోశాధికారిగా బి.రమేష్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథులుగా లయన్స్ పూర్వ గవర్నర్లు సీహెచ్.ప్రకాష్ రావు, వీటీ రాజ్‌కుమార్, ఎం.విజయలక్ష్మి, డి.నర్సింహరాజు, సీహెచ్ అనితారెడ్డిలు హాజరయ్యారు. వృద్ధులకు ఆనందం కల్గించడానికి రూ.8.5 కోట్లతో ధర్మశాల నిర్మించడానికి సంకల్పం చేసిన పూర్వ గవర్నర్ ప్రకాష్‌రావును పలువురు అభినందించారు.

ఎన్‌డీసీసీబీ మేనేజర్ బదిలీ



లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని ఎన్‌డీసీసీబీ మేనేజర్ కుమార్‌స్వామి సోమవారం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా లింగంపేట, నల్లమడుగు, శెట్పల్లిసంగారెడ్డి సొసైటీలకు చెందిన సీఈవోలు, చైర్మన్లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. సీఈవోలు పెంటయ్య, శ్రీనివాస్, చైర్మన్ రమేశ్, అశోక్‌రెడ్డి, సిబ్బంది ప్రసాద్, చంద్రం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై గుంతల పూడ్చివేత



నస్రుల్లాబాద్: మండల కేంద్రంలో గల 765–డి రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చి వేయించారు. సాక్షిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి సోమవారం చర్యలు చేపట్టారు.

సాక్షి ఎఫెక్ట్..

అంగట్లో అడవి పావురాలు

- ఆగని అడవి జంతువుల వేట
- గతంలో సంచలనం సృష్టించిన సింగరాయపల్లి షాడరాజు ఘటన
- ఏడాది క్రితం అన్నారంలోనూ పేలుడు ఘటన



రామారెడ్డిలో అటవీ పావురాలను అమ్ముతున్న మహిళ



పోలీసులు స్వాధీనం చేసుకున్న బ్యాటరీ (ఫైల్)



అన్నారంలో పేలుడు ఘటనలో ధ్వంసమైన రవి ఇల్లు (ఫైల్)

రామారెడ్డి: మండల పరిధిలో అడవి జంతువుల వేట ఆగడం లేదు. వారంలో రెండు మూడుసార్లు అటవీ పావురాలను గ్రామంలో బైకుపై యథేచ్ఛగా తిరుగుతూ అమ్మినా పట్టించుకునేవారే కరువయ్యారు. మరో వైపు రెడ్డిపేట, సింగరాయపల్లి, అన్నారం అటవీ ప్రాంతంలో జంతువుల వేట కొనసాగుతున్నట్లుగా సమాచారం. రెడ్డి పేట గ్రామం నుంచి రామారెడ్డి గ్రామానికి నెల రోజుల క్రితం ఏదు మాంసాన్ని తీసుకొచ్చి విక్రయించినట్లుగా తెలిసింది.

అడ్డుకట్ట పడేనా..?

గతంలో సింగరాయపల్లి అటవీ ప్రాంతంలో వేటకు వెళ్లి గుట్టల మధ్యలో చిక్కుకున్న రెడ్డిపేట గ్రామానికి చెందిన షాడ రాజును బయటకు తీయడానికి జిల్లా యంత్రాంగం 48 గంటల పాటు శ్రమించింది. చివరికి ఆయనను ప్రాణాలతో బయటకు తీశారు. ఘటనను అప్పటి ఎస్పీ శ్రీనివాసరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అన్నారం గ్రామంలోనూ అడవి జంతువుల వేట కోసం ఉపయోగించే గోల(పేలుడు పదార్థం) దుండగుల రవి అనే వ్యక్తి ఇంట్లో పేలి భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు అనంతరం పోలీసులు, అటవీ శాఖ అధికారులు.. దుండగుల రవి ఇంట్లో వేటకు సంబంధించిన వస్తువులను, పేలుడు పదార్థాన్ని పేల్చడానికి ఉపయోగించే బ్యాటరీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అటవీ జంతువుల వేటపై గత అనుభవాలు దృష్టిలో ఉన్నా.. ఆ శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సింగరాయపల్లి, రెడ్డిపేట, అన్నారం ప్రాంతంలో అడవి జంతువుల వేట యథేచ్ఛగా కొనసాగుతున్నట్లుగా సమాచారం. సోమవారం అడవి పావురాలను రామారెడ్డితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బైక్‌పై తిరుగుతూ అమ్మినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి చిత్రం



మోషన్‌పూర్, పోసానిపేటకు వెళ్లే రోడ్డు

సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి

రామారెడ్డి: పోసానిపేట నుంచి కామారెడ్డి వైపు ప్రధాన రోడ్డు వెళ్తుంది. రంగంపేట శివారులోని పోసానిపేట నుంచి వెళ్లే రోడ్డుకు మోషన్‌పూర్ నుంచి వచ్చే రోడ్డు మార్గం కలుస్తుంది. ఇక్కడే మూల మలుపులున్నాయి. ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు రోడ్లకు ఇరువైపులా చెట్లు కొమ్మలు అడ్డువచ్చి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. అధికారులు స్పందించి సూచిక బోర్డులను ఏర్పాటు చేసి రోడ్లకి ఇరువైపులా చెట్ల కొమ్మలను తొలగించాలి.

– తిరుపతి, పోసానిపేట్

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

కామారెడ్డి : 94942 60200
ఎల్లారెడ్డి : 97053 46576
బాన్సువాడ : 94402 11363
జుక్కల్ : 97053 46578

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

శ్రావణమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా వ్యాప్తంగా భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు చోట్ల అన్నదానం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఎల్లారెడ్డి: నీలకంఠేశ్వరాలయంలో అన్నపూజ చేస్తున్న భక్తులు



తాడ్వాయి: శబరిమాతాశ్రమంలో భగవద్గీత పారాయణం చేస్తున్న భక్తులు



ఎల్లారెడ్డిరూరల్: వెల్లుట్ల చెనింగ రాజరాజేశ్వరాలయంలో..



భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయంలో అభిషేకాలు నిర్వహిస్తున్న భక్తులు



నాగిరెడ్డిపేట: త్రిలింగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు తల్లిదండ్రులు



మద్నూర్‌లోని సోమలింగాల ఆలయంలో..



మైలారంలో అన్నదానం చేస్తున్న గ్రామస్తులు



నిజాంసాగర్: చంద్రమౌళీశ్వరాలయంలో..

నాగులమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



సదాశివనగర్‌లో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల సమీపంలో నాగులమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు భారీ ఎత్తున అన్నదానం చేశారు. గడ్డమీది శ్రీకృష్ణ యూత్ సభ్యుల కృషి, గ్రామస్తుల సహకారంతో ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగింది.

శ్రీరామనవమి ఉత్సవ వేదిక నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ నిర్వహిస్తున్న అర్చకులు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి రైల్వే స్టేషన్ ప్రాంగణంలో శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాల వేదిక నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. రైల్వేస్టేషన్ ప్రాంగణంలో 64 సంవత్సరాలుగా ఉత్సవాలు చేస్తున్నారు. కాగా స్టేషన్ ఆధునీకరణ పనుల్లో గతంలో ఉన్న వేదికను తొలగించగా దాని స్థానంలో మరో చోట వేదిక నిర్మాణం కోసం దాతల సహకారంతో నిర్మించడానికి వేద పండితులు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీసీతారామ కల్యాణ నవమి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు, స్టేషన్ మాస్టర్ వి.సత్యం, తదితరులు పాల్గొన్నారు.

బేడ బుడగజంగాలుగా గుర్తించాలి



మాచారెడ్డి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బేడ బుడగజంగాలు

మాచారెడ్డి: తమను బేడ బుడగ జంగాలుగా గుర్తించాలని కోరుతూ సోమవారం చుక్కాపూర్ గ్రామానికి చెందిన బేడ బుడగ జంగాలకు చెందిన నాయకులు మాచారెడ్డి తహసీల్దార్ సరళకు వినతిపత్రం అందజేశారు. తమ పూర్వీకుల అవగాహన లోపం వల్ల తాము గోసంగి కులంగా కొనసాగామని, గోసంగి సంఘ కులం వాళ్లు బేడ బుడగ జంగాల దాంట్లో చేరాలని పట్టుబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలకు బేడ బుడగ జంగాల కులం సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతున్నా ఇవ్వడం లేదని ఆరోపించారు. కుల సర్టిఫికెట్లు లేక తమ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈసందర్భంగా తహసీల్దార్ సరళ మాట్లాడుతూ.. ఆర్డీవో, పైఅధికారులను సంప్రదించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నేతలు లక్ష్మీపతి, బాల్‌నర్సు, రవి, నాగరాజు, శివరాములు, ఎల్లం ఉన్నారు.

కంపు కొడుతున్న కాలనీలు



బీర్కూర్ మండల కేంద్రంలోని గిద్దకట్ట వద్ద ఓ పాఠశాల పక్కన ఉన్న మురికి కాలువ దుస్థితి



ఉర్దూ మీడియం పాఠశాల వెనుకాల..

బాన్సువాడ: బీర్కూర్ మండల కేంద్రంలో పలు కాలనీలు కంపుకొడుతున్నాయి. వర్షాకాలం నేపథ్యంలో మురికికాలువల్లో మురికి నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. మండల కేంద్రంలోని పోచారం కాలనీ, దళితవాడ, తహసీల్ కార్యాలయం వెళ్లేదారిలో, గిద్దకట్ట, ఇంద్రకాలనీల్లో మురికికాలువల్లో మురికినీరు నిల్వ ఉండడంతో దోమలు, పందులు స్వైర్య విహారం చేస్తున్నారు. మండల కేంద్రంలోని గిద్దకట్ట కాలనీలో మురికికాలువ దుస్థితి అధ్వానంగా మారింది. ఈ మురికి కాలువ పక్కనే ఓ ప్రైవేటు పాఠశాల ఉంది, మురికినీరు నిల్వ ఉండడంతో విద్యార్థులు దుర్వాసన భరించలేకపోతున్నారు. మురికికాలువను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పలువురు కోరుతున్నారు.

వాల్మీకి విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్ఠిస్తాం



మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలో వాల్మీకి రుషి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని ముదిరాజ్ సంఘ సభ్యులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి రుషి ఆలయానికి విగ్రహ దాతగా నాందేవ్ మేస్త్రీ, నిర్మాణ పనుల కోసం మద్నూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ మేస్త్రీ రూ.65 వేల సహాయాన్ని అందించారు. ఆగస్టు 21న అంగరంగ వైభవంగా ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. దాతలను సన్మానించారు. నేతలు కల్లూర్ అశోక్, ఎంజప్‌వార్ సాయిలు, చందర్ తదితరులున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మద్నూర్(జుక్కల్): వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డోంగ్లీ పీహెచ్‌సీ ఆయుర్వేద వైద్యులు ప్రసన్న సూచించారు. డోంగ్లీ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే దోమలు, ఈగలు వ్యాప్తి చెందవని చెప్పారు. పీహెచ్‌సీలో అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫార్మసిస్ట్ రమణి, తదితరులున్నారు.

ఆదర్శ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాజారెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ ఎంఈసీ గ్రూపులో ప్రవేశం పొందే విద్యార్థులకు ఈ నెల 30,2025న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 22 సీట్లు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. అర్హత గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాఠశాలలో సంప్రదించి ప్రవేశం పొందాలని ఆయన సూచించారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



తాడ్వాయి(ఎల్లారెడ్డి): ఎర్రాపహాడ్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే.. కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జలంధర్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



భిక్కనూరు: పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని మండల ఆరోగ్య విస్తర్ణాధికారి వెంకటరమణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే కలిగే ఇబ్బందుల గురించి వివరించారు. నిలువ నీటిని పారబోయించారు. ఆయన వెంట హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఆశ వర్కర్లు ఉన్నారు.

ఈ రోడ్డుపై వెళ్లేదెలా..?



మద్నూర్(జుక్కల్): మా గ్రామంలో రోడ్లను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని చిన్న ఎక్లార, కోడిచిర గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చిన్న ఎక్లార, కోడిచిర గ్రామాలకు వెళ్లే రహదారిపై అడుగడుగున గుంతలు పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కొత్తగా రోడ్డు వేయడం లేదని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసం రోడ్డుకు ప్యాచ్ వర్క్ అయినా చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

సంక్షిప్తం

విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జ్‌ల వితరణ



లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపల్లి(ఖుర్దు) ప్రాథమిక పాఠశాలలో సోమవారం దాతలు విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జీలు వితరణ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు రవీందర్ శర్మ తెలిపారు. లింగంపేటలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 1980–82 బ్యాచులకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు తమవంతు సహకారంగా 60 మంది విద్యార్థులకు అందజేశారు. ఉపాధ్యాయులు రాజశేఖర చౌదరి, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1980–82లో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన పర్వీన్ సుల్తానా, ఉషారాణి అనే పూర్వవిద్యార్థులు నాగిరెడ్డిపేట మండలంలోని పెద్దఆత్మకూర్ ప్రాథమిక పాఠశాలతోపాటు మండలంలోని పోచారం ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం టై, బెల్ట్‌లను వితరణ చేశారు. పెద్దఆత్మకూర్ పాఠశాలలోని 50మంది విద్యార్థులకు పర్వీన్ సుల్తానా, పోచారం పాఠశాలలోని 80మంది విద్యార్థులకు ఉషారాణి వారి సొంత నిధులతో పంపిణీ చేశారు. ఆత్మకూర్ మాజీసర్పంచ్ బాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి): చిట్యాలలో సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, మండల అధ్యక్షులు బాలంబాయి, నాయకులు బాలయ్య, కిషన్‌రావు, కందివిఠల్, పాతరాజం తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస్ ప్లాంట్ పరిశీలన

రాజంపేట: రాజంపేట మండలం అర్గొండ గ్రామంలో బాలవికాస వాటర్ ప్లాంట్‌లో పురుగులు రావటం వల్ల వాంతులు, విరేచనాల అవుతున్నాయని గ్రామస్తులు ఆరోపించడంతో డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు సోమవారం వైద్య, రెవెన్యూ అధికారులు బాలవికాస ప్లాంటును క్షుణ్ణంగా పరిశీలించారు. వాంతులు, విరోచనాలకు బాలవికాస్ ప్లాంట్ ద్వారా వచ్చే నీరు కారణం కాదని వారు నిర్ధారించారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం పాలాభిషేకం చేశారు. ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రిలో డిప్యుటేషన్‌పై ముగ్గురు గైనకాలజిస్టులను నియమించడం పట్ల హర్షిస్తు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా, మున్సిపల్ మాజీ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులున్నారు.